ప్రజాశక్తి
ఆదివారం 17 మార్చి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

వైసిపి అభ్యర్థులు వీరే..

- అన్ని స్థానాలకూ ఒకేసారి ప్రకటించిన సిఎం జగన్
- సిట్టింగ్ స్థానాల్లో తిరిగి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఇద్దరే..
- నియోజకవర్గాలకు దూరంగా టిక్కెట్లు కోల్పోయిన ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, బాపట్ల జిల్లా

వైసిపి అధిష్టానం అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులను శనివారం నాడు వెల్లడించింది. సిఎం వైఎస్ జగన్ ఇడుపులపాయ చేరుకొని గతంలో మాదిరిగానే అక్కడ నుంచే అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు జాబితాను చదివారు. ఉమ్మడి ప్రకాశంతో పాటు బాపట్ల జిల్లాలోనూ కొందరు సిట్టింగులతో పాటు ఇన్‌ఛార్జిలుగా ఉన్న నేతలలో కొంతమందికి ఈ సారి టిక్కెట్లు దక్కలేదు. గతంలో ముందుగా సమన్వయకర్తల పేరుతో జాబితాలను విడుదల చేశారు. ఈ జాబితాల్లోనే దాదాపుగా అందరూ అభ్యర్థులూ తేలిపోయారు. ఇప్పుడు వాళ్లనే అభ్యర్థులుగా ప్రకటించారు. ఒంగోలులో బాలినేని శ్రీనివాసరెడ్డి, బాపట్లలో కోన రఘుపతి.. ఇద్దరికే తిరిగి అదే నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశం వచ్చింది. మిగతా వారంతా స్థానాలు మారిపోయారు. ఇద్దరు

▶ 2లో

చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
ఒంగోలు ఎంపీ అభ్యర్థి

నందిగం సురేష్
బాపట్ల ఎంపీ అభ్యర్థి

మేరుగు నాగార్జున
ఎస్‌ఎన్‌పాడు అభ్యర్థి

బాలినేని శ్రీనివాసరెడ్డి
ఒంగోలు అభ్యర్థి

తాటిపర్తి చంద్రశేఖర్
వై.పాలెం అభ్యర్థి

బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి
దర్శి అభ్యర్థి

ఆదిమూలపు సురేష్
కొండపి అభ్యర్థి

అన్నా రాంబాబు
మార్కాపురం అభ్యర్థి

కె.నాగార్జునరెడ్డి
గిద్దలూరు అభ్యర్థి

దద్దాల నారాయణ
కనిగిరి అభ్యర్థి

పానెం హనిమిరెడ్డి
అద్దంకి అభ్యర్థి

కోన రఘుపతి
బాపట్ల అభ్యర్థి

కరణం వెంకటేష్
చీరాల అభ్యర్థి

యడం బాలాజీ
పర్చూరు అభ్యర్థి

ఈపూరు గణేష్
రేపల్లె అభ్యర్థి

వరికూటి అశోక్‌బాబు
వేమూరు అభ్యర్థి

'కోడ్' కూసింది..

- ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన ఈసీ
- మే 13న పోలింగ్
- జూన్ 4న ఓట్ల లెక్కింపు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

దేశవ్యాప్తంగా ఎన్నికల నగారా మోగింది. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలతో పాటు లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం శనివారం ప్రకటించింది. జూన్ 16తో ప్రస్తుత లోక్‌సభ కాలపరిమితి ముగుస్తున్నందున ఈ లోపు సార్వత్రిక ఎన్నికలకు ఈసీ సన్నద్ధమైంది. దేశవ్యాప్తంగా ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్, జూన్ 1న ఏడో దశ పోలింగ్ ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను కూడా ప్రకటించారు. ఈసీ షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల దాఖలు, ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన, ఏప్రిల్ 29న నామినేషన్ల ఉపసంహరణలు ఉంటాయి. మే 13న ఏపీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఎన్నికల సందర్భంగా కానుకలివ్వడం, ప్రలోభాలకు గురి చేసేవారిపై ప్రత్యేక నిఘా ఉండనుంది. బ్యాంక్ ఖాతాలు, లావాదేవీలపై ప్రత్యేక మానిటరింగ్ ఉంటుంది. సూర్యాస్తమయం తర్వాత బ్యాంక్ క్యాష్ వాహనాలకు సైతం అనుమతి ఉండదు. సోషల్ మీడియాలో పోస్టుల నియంత్రణకు ప్రత్యేక అధికారుల్ని నియమిస్తున్నారు. కులం, మతం పేరుతో ఓట్లు అడగడం, కులాన్ని, మతాన్ని రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేయకూడదని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. హింసకు పాల్పడితే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అవుతుందన్నారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ యూనిట్ ఏర్పాటు చేశారు.

చీరాలలో వైఎస్ఆర్ విగ్రహానికి ముసుగు వేస్తున్న మున్సిపల్ సిబ్బంది

కనిగిరిలో ఫ్లెక్సీలు తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

అమలులోకొచ్చిన ఎన్నికల కోడ్

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ ఏప్రిల్ 18న అని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించినప్పటికీ తక్షణమే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ప్రస్తుతం ఎన్నికలు రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తంగా అన్ని పార్లమెంటు స్థానాలకు జరుగుతున్నాయి. ఈ కారణంగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతోనే దేశం మొత్తానికి ఎన్నికల కోడ్ ప్రకటించారు. దీంతో రాష్ట్రంలోనూ ఎన్నికల కోడ్ అమలులోకొచ్చింది.

టిడిపిలో చేరిన మాగుంట

- కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఆయన కుమారుడు రాఘవరెడ్డి శనివారం సాయంత్రం తెలుగుదేశంలో చేరారు. టిడిపి అధినేత చంద్రబాబు వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తాడేపల్లిలోని చంద్రబాబు నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. ఒంగోలు నుంచి పెద్ద సంఖ్యలో వాహనాలతో మాగుంట తన అనుచరులతో విజయవాడ వెళ్లారు. ముందుగా ఒంగోలులో మాగుంట కార్యాలయంలో పార్టీ నేతలు దామచర్ల జనార్ధన్, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, జనసేన అధ్యక్షుడు రియాజ్ మాగుంటను కలిశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి తాడేపల్లి వెళ్లి.. మాగుంట టిడిపిలో చేరారు. మాగుంటతో పాటు ఆయన అనుచరులు బెల్లం సత్యనారాయణ, కుప్పం ప్రసాద్, రంగ సాయి, రాజంపల్లికి చెందిన వజ్జా శ్రీనివాస రావులతో పాటు పలువురు మాగుంట అనుచరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో దామచర్ల సత్య పాల్గొన్నారు.

మాగుంటను పార్టీలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబు

మార్టూరులోని ఓ గ్రానైట్ ఫ్యాక్టరీ

తెరుచుకున్న గ్రానైట్ పరిశ్రమలు

కార్మికులకు ఊరట

▶ 2లో

'పది' పరీక్షలకు రెడీ..

- 18 నుంచి 30 వరకు పరీక్షల నిర్వహణ
- హాజరుకానున్న 25,928 విద్యార్థులు
- 170 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- ప్రెస్‌మీట్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడి

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో పదోతరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో శనివారం పదో తరగతి పరీక్షల నిర్వహణపై జరిగిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని 16 మండలాల్లో పదో తరగతి పరీక్షలు ఈ నెల 18 నుంచి 30 వరకు జరగనున్నాయన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 25,928 మంది హాజరు కానున్నారని, వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 24,449 ఉన్నారని, బాలురు 14,800 మంది, బాలికలు 14,649 మంది ఉన్నారన్నారు. ప్రైవేట్ విద్యార్థులు 1479 మంది హాజరు కానుండగా, వీరిలో బాలురు 798, బాలికలు 681 మంది ఉన్నారన్నారు. పరీక్షల నిర్వహణకు 170 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఏ సెంటర్లు 68, బి సెంటర్లు 65, సి సెంటర్లు 37 ఉన్నాయన్నారు. పరీక్షా కేంద్రాలో చీఫ్ సూపరింటెండెంట్లు 170, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్ 170, సి సెంటర్ కస్టోడియన్స్ 23, ఇన్విజిలేటర్లు 1540 నియమించామన్నారు. ఇద్దరు ప్రత్యేక తనిఖీ అధికారులు, జిల్లా స్థాయి తనిఖీ అధికారులు తొమ్మిది మంది, సిట్టింగ్ స్క్వాడ్స్ (రెవెన్యూ) 25, మరో 25 (విద్యా శాఖ) నియమించామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని చెప్పారు. పరీక్షా కేంద్రాలు ఉన్న ప్రాంతాలలో జెరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ పాయింట్లు మూసివేయాలని ఆదేశించామన్నారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేందుకు వీలుగా ఆర్టీసి బస్సుల సౌకర్యం కల్పించామన్నారు. పరీక్ష కేంద్రాలలో మంచినీరు, మరుగుదొడ్ల వసతి కల్పించామన్నారు. విద్యార్థులు ఉదయం 8.30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. విద్యార్థులు, పరీక్షల విధులలో ఉన్న వారు మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు, గాడ్జెట్స్, ఎట్టి పరిస్థితులలో తీసుకురావద్దని సూచించారు. ఏవిధమైన సమాచారం కోసమైనా 7842777239, 7842777439 నెంబర్లను సంప్రదించాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డిఆర్ఒ ఆర్.శ్రీలత, జిల్లా విద్యా శాఖాధికారి డి.సుభద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థులు వీరే..

(మొదటిపేజీ తరువాయి)

మంత్రులూ ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున తమ సొంత నియోజకవర్గాలను వదిలి కొత్త స్థానాల్లో పోటీ చేయాల్సి వచ్చింది. సిఎం జగన్ ఆదేశాలతో విధి లేని పరిస్థితిలో మంత్రులు ఇద్దరూ మారక తప్పలేదు. సిట్టింగులూ దాదాపుగా చాలా చోట్ల నియోజకవర్గాలు మారారు. కొందరికి మొదట్లో టిక్కెట్లు లేవనే ఆందోళన కలిగినా సామాజిక సమతుల్యతలో భాగంగా అవకాశాలు దక్కాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ముగ్గురు సిట్టింగులకు తిరిగి టిక్కెట్లు దక్కలేదు. వారంతా ఇప్పుడు పార్టీ కార్యక్రమాలకు, నియోజకవర్గాలకు దూరంగా ఉంటున్నారు. అద్దంకి, పర్చూరు ఇన్‌ఛార్జిలను ఇటీవల మార్చారు. వీరికి కూడా టిక్కెట్లు దక్కలేదు. ఇక ప్రకటించిన అభ్యర్థులను చూస్తే ఒంగోలు - బాలినేని శ్రీనివాసరెడ్డి, సంతనూతలపాడు - మేరుగ నాగార్జున, కొండపి - ఆదిమూలపు సురేష్, కనిగిరి - దద్దాల నారాయణయాదవ్, దర్శి- డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మార్కాపురం - అన్నా రాంబాబు, వైపాలెం - తాటిపర్తి చంద్రశేఖర్, గిద్దలూరు - కుందురు నాగార్జునరెడ్డి అభ్యర్థులుగా పోటీ చేయనున్నారు. బాపట్ల జిల్లాలో బాపట్ల - కోన రఘుపతి, రేపల్లె - ఈపూరు గణేష్, వేమూరు - వరికూటి అశోక్‌బాబు, చీరాల - కరణం వెంకటేష్, పర్చూరు - యడం బాలాజీ, అద్దంకి - పాణెం హనిమిరెడ్డి అభ్యర్థులుగా ఎంపికయ్యారు. అభ్యర్థుల్లో ఒంగోలు నుంచి బాలినేని శ్రీనివాసరెడ్డి ఇప్పటికే ఉప ఎన్నికను కలుపుకొని ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. అభ్యర్థుల్లో ఇద్దరు ప్రస్తుతం మంత్రులుగా ఉండగా.. కోన రఘుపతి డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాత్రం గతంలో గెలిచిన దర్శి నుంచే పోటీ చేస్తున్నారు.

ఎంపీ అభ్యర్థులుగా చెవిరెడ్డి, నందిగం

బాపట్ల ఎంపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నందిగం సురేష్‌కు అవకాశం దక్కింది. ఈయనే ఇక్కడ నుంచి రెండోసారి అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఎంపికయ్యారు. ఈయన కొత్తగా ఇటీవలే పార్టీ కోఆర్డినేటర్‌గానూ, తర్వాత ఒంగోలు పార్లమెంటు సమన్వకర్తగానూ నియ మితుల య్యారు. ఇప్పుడు జాబితాలో అభ్యర్థిగా స్థానం దక్కింది.

తెరుచుకున్న గ్రానైట్ పరిశ్రమలు

మార్టూరు రూరల్ : ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా వారం రోజులుగా మూతేసిన గ్రానైట్ ఫ్యాక్టరీలను యజమానులు శనివారం నుండి తిరిగి ప్రారంభించారు. మూతపడిన పరిశ్రమలు ఎప్పుడు తెరుచుకుంటాయో తెలియక వందలాది మంది వివిధ రాష్ట్రాల గ్రానైట్ కార్మికులు స్వగ్రామాలకు తరలివెళ్లారు. 250 గ్రానైట్ పరిశ్రమలు మూసివేయడంతో వేలాదిమంది కార్మికులు జీవనోపాధి కోల్పోయి వీధిన పడకుండా ఆదుకోవాలని సీపీఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలో గ్రానైట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రత్తిపాటి సురేష్ ఆధ్వర్యంలో సభ్యులు శనివారం పర్చూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ యడం బాలాజీని కలిసి సంక్షోభంలో ఉన్న గ్రానైట్ పరిశ్రమల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన బాలాజీ ముఖ్యమంత్రి దృష్టికి గ్రానైట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకెళతానని అసోసియేషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు దీంతో మూతేసిన గ్రానైట్ పరిశ్రమలను తిరిగి ప్రారంభించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

శిక్షణా తరగుతులు వాయిదా

మార్కాపురం రూరల్ : ఈనెల 16 ,17 తేదీల్లో నిర్వహించాల్సిన సిఐటియు జిల్లా సాయి శిక్షణా తరగతులను అనివార్య కారణాల వల్ల 24, 25 తేదీలకు వాయిదా వేసినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం. రఫీ తెలియజేశారు. సిఐటియు కార్మిక ఉద్యోగ సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ రైతాంగ పోరాటాలకు తన మద్దతు తెలియజేస్తూ రైతాంగ పోరాటాల ప్రత్యక్షంగా పాల్గొంటుందన్నారు. శిక్షణా తరగతుల జయ ప్రదానికి శ్రేయోభిలాషులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు

మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్‌గా అలీబేగ్

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

మార్కాపురానికి చెందిన డాక్టర్ మీర్జా షంషిర్ అలీ బేగ్ ఎపి రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం నుంచి అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆలీ బేగ్ వైసిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో కీలక పాత్ర పాత్ర పోషిస్తూ వస్తున్నారు. పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుకు స్పందించి ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 2019 పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోను ముఖ్య భూమిక పోషించారు. ఆలీ బేగ్ ప్రస్తుతం వైసిపి రాష్ట్ర సెక్రటరీగా, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా, మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బేగ్ పార్టీకి అందించిన సేవలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టడం విశేషం. వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం డివిజన్‌లో సామజిక, సేవా దక్పథంతో డాక్టర్ షంషిర్ అలీబగ్ విద్యా సంస్థలను స్థాపించారు. గత 22 సంవత్సరాల క్రితం బిఇడి కళాశాల, పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకు 2009 లో ఏ వన్ గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలను స్థాపించారు. డాక్టర్ మీర్జా షంషిర్ అలీబేగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మినరల్ వాటర్ చలి వేంద్రాలు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. పేద విద్యార్థులకు సాంకేతిక విద్యలో అనేక రాయితీలు కల్పించి వారి విద్యా ఉన్నతికి తోడ్పాటు నందిస్తున్నారు. ఎపిపిఎస్ గ్రూప్స్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మెటీరియల్ అందజేసి శిక్షణ ఇస్తున్నారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న అలీబేగ్

ఆలీబేగ్ ప్రమాణ స్వీకారం..

రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మీర్జా షంషీర్ అలీ బేగ్ శనివారంరాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ చైర్మన్‌గా తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలను అప్పజెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. గతంలో పాలక వర్గాలన్నీ మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాత్రమే వినియోగించుకోగా నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మైనారిటీల అభివద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ వారికి అండగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో 12 మంది మైనారిటీలకు కార్పొరేషన్ చైర్మన్లుగా అవకాశం కల్పించారన్నారు. ఉపముఖ్యమంత్రి పదవితో పాటు 4 ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారని తెలిపారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 7 గురు మైనార్టీలకు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చారనిగుర్తు చేశారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

మార్కాపురం పట్టణ ప్రజలను ట్రాఫిక్ సమస్య వేధిస్తోంది. పట్టణంలోని ప్రధాన రహదారులపై వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలుపుదల చేయడంతో మెయిన్‌రోడ్లపై తరచుగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. దీంతో ప్రధాన రహదారులపై ప్రయాణించాలంటే వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. పట్టణంలోని మెయిన్‌రోడ్లతో పాటు రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఎక్కడిపడితే అక్కడ పార్కింగ్ చేయడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ట్రాఫిక్ సమస్యపై ప్రతిరోజు పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో స్పందించిన మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు శనివారం ట్రాఫిక్ నియంత్రణకు శ్రీకారం చుట్టారు. వ్యాపారులు, ఆటో డ్రైవర్ల ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. తోపుడుబండ్ల వారికి కేటాయించిన ప్రదేశాల్లో వ్యాపార లావాదేవీలు నిర్వహించుకోవాలని సూచించారు. నో పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలిపితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ షేక్ అబ్దుల్ రెహమాన్, ట్రాఫిక్ పోలీసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తోపుడు బండ్లను క్రమబద్ధీకరిస్తున్న పోలీసులు

మంత్రి సురేష్‌కు సన్మానం

ప్రజాశక్తి-కొండపి

కొండపిలోని జెండా చెట్టు సెంటర్ యూత్ ఫోర్స్ యువకులు శనివారం రాష్ట్ర పురపాలక మంత్రి, వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌ను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా యూత్ ఫోర్స్ యువకులు మాట్లాడుతూ మంత్రి సురేష్‌కు అండగా ఉంటామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వసంతరావు, యూత్‌ఫోర్స్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌కు సన్మానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైసిపి యర్రగొండపాలెం నియోజకవర్గ అభ్యర్థి ఆ పార్టీ అధిష్టానం తాటిపర్తి చంద్రశేఖర్‌ను ప్రకటించింది. అందులో భాగంగా స్థానిక కార్యాయలయంలో వైసిపి చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. స్వీట్లు తినిపించారు. అదేవిధంగా వైసిపి రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డిని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు దొంతా కిరణ్ గౌడ్, కోట్ల సుబ్బారెడ్డి, జడ్‌పిటిసిలు విజయభాస్కర్, ఏరువ చలమారెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ కొర్రపోలు జయరావు, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచి రామావత్ అరుణాబాయి పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి

ప్రజాశక్తి-శింగరాయకొండ

పొట్టి శ్రీరాములు జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ పట్టణ అభివద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ రైల్వే రోడ్‌లోనున్న పొట్టిశ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎస్‌డి.సర్దార్, మట్ట సుబ్బారావు, సోమిశెట్టి సురేష్, ఎస్‌కె.సలీం, ఎస్‌కె.నౌషాద్ పాల్గొన్నారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

పొదిలి : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునుపూడి చెంచు సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక వాసవి కన్యకపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నా కష్ణచైతన్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కు అందజేత

పొదిలి : ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన చెక్కును ఎపిఐఐసి చైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి బాధితుడికి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. కొనకొనమిట్ల మండలం వద్దిమడుగు గ్రామానికి చెందిన పిన్నిక పిచ్చయ్య కుటుంబ సభ్యులకు రూ. 44,000 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, మాజీ ఎంపిపి కొవెలకుంట్ల నరసింహారావు, జడ్‌పిటిసి సాయి రాజేశ్వరరావు, మర్రిపుడి ఎంపిపి వాక వెంకట రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

డాక్యుమెంటు పోయినది

నా పేరు చేజర్ల వెంకట శేషయ్య, తండ్రి చేజర్ల అంకయ్య, కరవది గ్రామము, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా, నేను కరవది గ్రామము నుండి ఒంగోలు టౌన్ రిమ్స్ హాస్పటల్ వచ్చి చూపించుకొని వెళ్లే సమయంలో నా ఒరిజినల్ రిజిస్టర్ డాక్యుమెంటు నెంబర్ : 8878/2006 పోయినది. నా పేరుతో ఆస్తి ఒంగోలు సబ్ రిజిస్టర్ వారి ఆఫీస్ లో దస్తావేజు నెంబర్ : 8878/2006 ఈ విషయం గురించి నేను ఒంగోలు 1వ పట్టణ పోలీసు స్టేషన్లో రిపోర్టు ఇచ్చియున్నాను కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్ కు తెలియజేయగలరు

సెల్ నెంబర్ : 98851 44220

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జీ గారి కోర్టులో..

E.P.NO.77/2021

O.S.NO.542/2019

గొంది మల్లికార్జునరావు - డి. హెచ్. ఆర్.

V/s

నన్నూరి రాఘవరావు - జె.డి.ఆర్.

వేలం ప్రకటన

పై నెంబర్ ఇ పి లో ఈ క్రింది షెడ్యూల్ దాఖలా తాలూకా జె.డి.ఆర్. స్థిరాస్తిని శ్రీ కోర్టు వారు తే19-03-2024దిన ఉదయం గం.10-30 నిముషముల నుండి బహిరంగ వేలం జరుపుదురు. కావున ఆసక్తి గల వారు పై తేదీన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై క్రింది షెడ్యూలు ఆస్తిని వేలం పాటలో పాడుకోవచ్చునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

Item NO :-1 ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, సింగరాయకొండ సబ్ రిజిస్ట్రేషన్, కొండపి మండలం, చోడవరం గ్రామ సర్వే నెంబర్ 142/1బి విస్తీర్ణం య.0-82 సెంట్లు మెట్ట భూమికి **హద్దులు :-**

తూర్పు :- డొంక

దక్షిణం :- కొమ్మాలపాటి లక్ష్మయ్య గారి భూమి

పడమర :- డొంక

ఉత్తరం :- నన్నూరి హరిబాబు గారి భూమి

పై 4 హద్దులలోని య. 0.82సెంట్లు మెట్ట భూమికి రాకపోకల హక్కులతో సహా,

డి. హెచ్. ఆర్. విలువ :- రూ. 1,50,000/-

అమీనా విలువ :- రూ. 2,00,000/-

మార్కెట్ విలువ :- రూ. 7,80,780/-

Item NO:-2 ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, సింగరాయకొండ సబ్ రిజిస్ట్రేషన్, కొండపి మండలం, చోడవరం గ్రామ సర్వే నెంబర్ 162/1సి విస్తీర్ణం య. 2.56 సెంట్లు మెట్ట భూమికి **హద్దులు :-**

తూర్పు :- డొంక

దక్షిణం :- రాయపాటి వెంకట నరసింహం గారి భూమి

పడమర :- చెరువు

ఉత్తరం :- చెరువు

పై 4 హద్దులలోని య. 2.56సెంట్లు మెట్ట భూమికి రాకపోకల హక్కులతో సహా,

డి. హెచ్. ఆర్. విలువ :- రూ. 1,50,000/-

అమీనా విలువ :- రూ. 3,20,000/-

మార్కెట్ విలువ :- రూ. 7,80,780/-

వేలం తేదీ : - 19-03-2024

శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
డి. హెచ్. ఆర్. తరపు అడ్వకేట్స్
కందుకూరు - 523105
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మృతదేహం ఖననం అడ్డగింత

మృతుడి బంధువుల రాస్తారోకో

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కొనకనమిట్ల మండలం చిన్నారికట్ల గ్రామానికి ఆరికట్ల ప్రసాద్ ముండ్లమూరు మండలం గంగవరంలో జెఎల్ఎంగా విధులు నిర్వహిస్తున్నాడు. అక్కడే నివాస ముంటున్నారు. ఆయన శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. బంధువులు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. గతంలో తమ పూర్వీకులు, తల్లిదండ్రులను ఖననం చేసిన చోటే ప్రసాదు మతదేహాన్ని ఖననం చేసేందుకు గుంత తీయింసేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కిశెట్టి అనే వ్యక్తికి ప్రసాదు కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పూర్వకాలం నుంచి తమ బంధువుల మతదేహాలను ఇక్కడే పూడ్చి పెడుతున్నామని, అడ్డుకోవడం సరికాదని మృతుడి బంధువులు తెలిపారు. గతంలో 16 సెంట్లు స్థలాన్ని తాను

రాస్తారోకో నిర్వహిస్తున్న మృతుడి బంధువులు

కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకుని ఆన్‌లైన్‌లో తన పేరు నమోదు చేయించుకున్నట్లు అక్కిశెట్టి తెలిపారు. ఇక్కడ ఖననం చేయడానికి వీలులేదని తెలిపాడు.దీంతో మృతుడి కుటుంబ సభ్యులు కనిగిరి-మార్కాపురం 565 జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ విషయం గురించి తెలుసుకున్న పొదిలి ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకొని ఇరువురికి సర్ది చెప్పాడు. తహశీల్దారును పిలిపించి సమస్యను పరిష్కరిస్తానని చెప్పటంతో రాస్తారోకోను విరమింపజేశారు. అనంతరం ఎస్ఐ తహశీల్దారుకు సమస్యను వివరించారు. దీంతో తహశీల్దారు సాజిదా సర్వే నెంబర్ 343/3 లోని 16 సెంట్లు స్థలాన్ని అక్కిశెట్టి తన పేరుతో రిజిస్టర్ చేసు యించు కొని ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నట్లు తెలిపారు. అయితే 2017 నుంచి స్థలం వివాదం కోర్టులో ఉందన్నారు. అందువల్ల ఫైనల్ ఆర్డర్ వచ్చే వరకూ ఆ స్థలంలోకి ఎవరూ వెళ్లవద్దని సూచించారు. మతదేహాన్ని మరో చోట ఖననం చేయాలని ప్రసాద్ కుటుంబ సభ్యులకు తహశీల్దారు సర్దిచెప్పడంతో వారు అందుకు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిలో బైకు ర్యాలీ

ప్రజాశక్తి -కనిగిరి

వైసిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థిగా దద్దాల నారాయణ యాదవ్‌ను ఆ పార్టీ అధిష్టానం ప్రకటిచింది. అందులో భాగంగా శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల యువత దద్దాల నారాయణ యాదవ్ కు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. తొలుత చెక్‌పోస్టు వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఒంగోలు బస్టాండ్, ఎంఎస్ఆర్ రోడ్, వైఎస్ఆర్ రోడ్ మీదుగా పామూరు బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించడం ద్వారా యువతకు జగనన్న ఇస్తున్న ప్రాధాన్యత తెలు స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక ^వర్గ ఎన్నికల

ర్యాలీలో పాల్గొన్న వైసిపి నాయకులు

పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం. ప్రసాద్ రెడ్డి, జడ్‌పిటిసిలు గుంటక తిరుపతిరెడ్డి,కస్తూరి రెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యరావు, గోవర్ధన్ రెడ్డి, కనిగిరి ఎంపిపి దంతులూరి ప్రకాశం , కటికల వెంకటరత్నం, పిసిపల్లి ఎంపిపి అత్యాల జఫన్యా , బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కౌన్సిలర్లు శ్రీరామ్ సతీష్ , దేవకి రాజీవ్,కో ఆప్షన్ సభ్యులు చింతం శీను, గూడూరి అబ్రహం లింకన్ పాల్గొన్నారు.

సిఎం జగన్‌కు బూచేపల్లి కృతజ్ఞతలు

ప్రజాశక్తి-దర్శి

మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థిగా తనను ప్రక టించినట్లు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కతజ్ఞతలు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను, తన కుటుంబం ఎప్పుడూ ప్రజా సేవలో ఉంటామని తెలిపారు. దర్శి ప్రాంత ప్రజలు 2004లో తన తండ్రి బూచేపల్లి సుబ్బారెడ్డిని ఇండిపెండిగా గెలిపించినట్లు తెలిపారు. 2009లో తనను ఎమ్మెల్యేగా గెలిపించినట్లు తెలిపారు. తాను, తన తండ్రి ప్రజా సేవలకు సేవలు అందించినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ జగన్మోమోహన్‌రెడ్డి తన కుటుంబం పట్ల నమ్మకంతో తనకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవి ఇచ్చినట్లు తెలిపారు. తాము జీవితాంతం జగన్ బాటలో నడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ షేక్ షకీలా, ఎంపిపిలు గొల్లపాటి సుధారాణి, అచ్చయ్య, బెల్లం కోటేశ్వరమ్మ, సుంకర సునీత, బ్రహ్మానందరెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, తూము వెంకటసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి ఇత్తడి దేవదానం, పోచం మధుసూదన్‌రెడ్డి, కోటూరామిరెడ్డి, గొల్లపాటి మోషే, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విద్యుత్ శాఖ మార్కాపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.నాగేశ్వరరావు ఇచ్చిన అక్రమ డిప్యూటేషన్ ఆర్డర్లను వెంటనే రద్దు చేయాలని ఎపి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 యూనియన్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కె. మల్లికార్జునరావు, సిహెచ్.రవికాంత్ డిమాండ్ చేశారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏకపక్ష నిర్ణయాలకు వ్యతికేంగా మూడవ రోజు శనివారమూ స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గత నాలుగు రోజుల క్రితం అర్ధరాత్రి అక్రమ డిప్యూటేషన్ ఆర్డర్లు ఇచ్చి సెలవుపై వెళ్లడం హేయమైన చర్యగా యూనియన్ నాయకులు ఎద్దేవా చేశారు. అక్రమ డిప్యూటేషన్ ఆర్డర్లను రద్దు చేసే వరకూ తమ నిరసన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో అంబేద్కర్ విగ్రహానికి ఎదురుగా ఉన్న రోడ్డు డివైడర్‌పై గౌతమ బుద్ధుడి విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర మున్సిపల్ పట్టణ అభివద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అల్లు వెంకటేశ్వర్లు, గాండ్ల హరిప్రసాద్, పోలగుర కష్ణయ్య, వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, యనమల మాధవి, రాపూరి ప్రభావతి పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు 679 మంది

ప్రజాశక్తి- కొత్తపట్నం

ఈనెల 18 నుంచి నిర్వహిస్తున్న పదోతరగతి పరీక్షలకు కొత్తపట్నం మండలంలో మొత్తం 679 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. పరీక్షల నిర్వహణ కోసం కొత్తపట్నం హైస్కూల్‌లో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షా కేంద్రాల్లో మోటుమాల పాఠశాలకు చెందిన 21 మంది విద్యార్థులకు , గౌండ్ల పాలెంలో చెందిన 48, ఆలూరు కు చెందిన 31, అల్లూరు 37, కొత్తపట్నంకు చెందిన 251, కేజీబీవీ పాఠశాలకు చెందిన 37, శ్రీవాణి విద్యానికేతన్‌కు చెందిన 30 మంది మొత్తం 481 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈతముక్కల పాఠశాల నుంచి 155, వల్లూరు జడ్‌పిహెచ్ఎస్ నుంచి 35 మంది విద్యార్థులకు పరీక్షకు హాజరు కానున్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలో ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని తహశీల్దారు భవాని శంకర్, ఎంపిడిఒ నగేష్‌కుమారి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు ఎం.భవాని శంకర్, మండల పరిషత్ అభివద్ధి అధికారి నగేష్‌కుమారి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నిబంధన ప్రకారం రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలను పాటించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి సుధాకర్ పాల్గొన్నారు.

సిఎస్.పురం : ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని తహశీల్దారు షేక్‌నాగుల్‌మీరా తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కష్ణయ్య, డిప్యూటీ తహశీల్దారు సలోమి, టిడిపి నాయకులు బి.వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, రామకష్ణంరాజు, వైసిపి నాయకులు బొనగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మార్టూరు సమీపంలోని యలవర్తి కోల్డ్ స్టోరేజీ వద్ద శనివారం చోటు చేసుకుంది. హైవే అంబులెన్సు సిబ్బంది కోటేశ్వరరావు, సుధీర్, మధుబాబు కథనం ప్రకారం... మండల పరిధిలోని నాగరాజుపల్లి గ్రామానికి చెందిన షేక్ బాషా డేగరమూడి వద్ద ఉన్న తన పొలాలను పరిశీలించి బైకుపై ఇంటికి వస్తున్నాడు. అదే సమయంలో మురికిపూడి గ్రానైట్ కంపెనీలో సూపర్ వైజర్‌గా పనిచేసే సురేష్ బైకుపై వస్తూ ఎదురుగా వస్తున్న బాషా బైకును ఢీకొన్నాడు. దీంతో బాషా,సురేష్ తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది బాషాకు ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషయంగా ఉండటంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. సురేష్‌ను మార్టూరు వైద్యశాలకు తరలించారు. ప్రథమ చిక్సిత అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు సర్వజనసమగ్ర వైద్యశాలకు తరలించారు. పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

బైకును లారీ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి గాయాల య్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో జె పంగులూరు మండలం బైటమంజులూరు గ్రామానికి చెందిన ఇమ్మానియేలు గాయపడ్డాడు. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది క్షతగాత్రుడిని మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

వ్యక్తిపై కత్తితో దాడి

ప్రజాశక్తి- అర్ధవీడు

పాత గొడవల నేపథ్యంలో ఓ వ్యక్తిపై మరో వ్యక్తి కత్తితో దాడి చేశారు. ఈ ఘటన మండల పరిధిలోని బొమ్మిలింగం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన రాజేంద్రప్రసాద్ రోజులాగే తమ ఇంటి ముందు నిద్రిస్తున్నాడు. ఈ నేపథ్యంలో పాత గొడవలను మనస్సులో పెట్టుకున్న అదే గ్రామానికి చెందిన రమణయ్య అనే వ్యక్తి కత్తితో రాజేంద్ర ప్రసాద్‌పై దాడికి పాల్పడ్డాడు. దీంతో రాజేంద్ర ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట వైద్యశాలకు తరలించారు.

విద్యుత్ అధికారుల దాడులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. ఉద్యోగులు 40 బృందాలుగా ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ చౌర్యం, అదనపులోడ్ వినియోగిస్తున్న 39 సర్వీసులను గుర్తించారు. వారికి రూ.2.28 లక్షల అపరాధ రుసుం విధించారు. ఈ దాడులు డిపిఇ ఇఇ కొత్తా వెంకటేశరరావు, మార్కాపురం ఇఇ పివి నాగేశ్వరరావు, మార్కాపురం డివిజన్ పరిధిలోని అన్ని మండలాల అసిస్టెంట్ ఇంజినీర్లు, డిప్యూటి ఇంజినీర్లు, ఒఅండ్ఎం సిబ్బంది, ఎస్ఎల్ఐ, ఎల్ఐ, ఎల్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

గిరిజనులకు అండా ఉంటామని వైసిపి సీనియర్ నాయకుడు షేక్ సలీం బాషా తెలిపారు. శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని టీపీ నగర్, అప్పాపురం గిరిజన కాలనీల్లో అమ్మ ఒడి పథకం ద్వారా లబ్ధి పొందుతున్న చిన్నారుల తల్లులకు శనివారం చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా మామిడి మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి బీసీ సెల్ రాష్ట్ర సెల్‌ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన వెంకటేశ్వరరావు, సోమరాజుపల్లి గ్రామ నాయకులు డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్, మండల ఎగ్జిక్యూటివ్ నెంబరు పొన్నం గోపాలరావు, కత్తి ప్రసాద్, గౌస్‌బాషా పాల్గొన్నారు.

అమరజీవి పొట్టిశ్రీరాములుకు ఘన నివాళి

అద్దంకిలో ఆధ్వర్యంలో అమరజీవికి ఘన నివాళి

భట్టిప్రోలులో అమరజీవికి నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్యులు

ఇడుపులపాడులో అమరజీవి చిత్రపటానికి నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర పోరాటంలో అమరజీవి చేసిన ఉద్యమాలు, హరిజనోద్ధరణ, తెలుగు రాష్ట్రం కోసం ఆత్మార్పణ వంటి విషయాలను విద్వాన్ జ్యోతి చంద్ర మౌళి తెలిపారు. సందిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి చేసిన ప్రాణ త్యాగం జాతికి స్ఫూర్తి దాయకం అన్నారు. కొల్లా భువనేశ్వరి, తమ్మన శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ మాట్లాడారు. ఈ తరం యువత పొట్టిశ్రీరాములును ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో చుండూరి మురళి సుధాకర్, పసుపులేటి ఆంజనేయులు, కొల్లా పవన్ కుమార్, కమ్మ నాగేశ్వరావు, కొండముది బాపూజీ పాల్గొన్నారు.

పర్చూరు : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా స్థానిక కొట్లబజారులోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సెక్రెటరీ మామిడిపాక హరిప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కృష్ణ శెట్టి బసవరాజు, ఓగిశెట్టి ప్రసాదు, తులసి శ్రీనివాసరావు, కూరపాటి అప్పారావు, బాబు నారాయణ, షేక్ గౌస్, తులసి చంటి, కారంపూడి తేజ, శేషయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : ఆంధ్రరాష్ట్ర అవతరణకు అశువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్షలు చేపట్టి అసువులు భాశారని కొనియాడారు. స్థానిక రథం సెంటర్, మండల పరిషత్ కార్యాలయంలోని పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేసిన వెల్లటూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

బాపట్ల : తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మ త్యాగంతో అసువులు బాసిన పొట్టి శ్రీరాములు గర్వించదగ్గ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వి శ్రీనివాసరావు అన్నారు. కళాశాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె శ్రీనివాసరావు, సిహెచ్ సంధ్యారాణి, ఎం లత, షేక్ హసీనా బేగం, ఎస్ఆర్ కోటేశ్వరరావు, కె చంద్రశేఖర్, డివి సాయిరాం కుమార్ పాల్గొన్నారు. బాపట్ల వ్యవసాయ క్షేత్రం ఏరువాక కేంద్రంలో పొట్టి శ్రీరాములు జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు బి విజయాభినందన్, ఏరువాక కేంద్రం ఉద్యోగులు బాల మురళీధర్ నాయక్, జె రాధాకృష్ణ పాల్గొన్నారు.

చీరాల : ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు నేటి తరానికి ఆదర్శమని ఎంజిసి మార్కెట్ ప్రెసిడెంట్ వేముల చంద్రశేఖర్, న్యాయవాది కనపర్తి రామారావు పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భం గా భారతీ డిగ్రీ కాలేజీలో వ్యాస రచన పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు చుండూరి కృష్ణమూర్తి, పవని భానుచంద్ర మూర్తి, సర్విశెట్టి సుబ్బరామయ్య, విశ్రాంత ప్రిన్సిపాల్ రంగ నాయకులు గుప్త, ఎం బ్రహ్మయ్య, యు జయశంకర ప్రసాద్, అన్నంరాజు సుబ్బారావు, సంకా చంద్రమౌళి పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : మండలంలోని ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాల్లో అమరజీవి జయంతి ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి హెచ్ఎం పిడపర్తి పేరిరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రుల ఆశయ సాధన కోసం ఆయన చేసిన త్యాగానికి శ్రీరాములు అమర జీవి రాష్ట్రంలో గౌరవించబడ్డారని అన్నారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వాలని 56రోజుల పాటు నిరాహార దీక్ష చేయడం ద్వారా ఆయన ప్రసిద్ధి చెందారని అన్నారు. శ్రీరాములు మరణించిన మూడు రోజుల తరువాత కొత్తగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యాన్ని అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు వంటి నేతల జీవితాలు భావితరాలకు ఆదర్శం కావాలని అన్నారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.

పర్చూరులో పొట్టిశ్రీరాములుకు ఆర్యవైశ్య మహాసభ నివాళి

చీరాలలో బహుమతులు ఇస్తున్న ఎంజిసి ప్రతినిధులు

బాపట్లలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి

జెండా ఊపి ర్యాలి ప్రారంభిస్తున్న డాక్టర్ అఖిల

గ్లకోమాపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - రేపల్లె

ప్రపంచ గ్లకోమా వారోత్సవాల సందర్భంగా పట్టణంని ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీని నిర్వహించారు. హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ బాబు ఆధ్వర్యంలో డాక్టర్ అఖిల జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. కంటి చూపు రక్షణ, నీటి కాసులు, శుక్లాలపై అవగాహన కల్పిస్తూ ప్రచురించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ శాశ్వత అంధత్వానికి కారణమయ్యే నిశ్శబ్ద వ్యాధి గ్లాకోమా అని అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించడానికే ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సకాలంలో గుర్తిస్తే కంటి చూపు కాపాడుకోవచ్చని అన్నారు. కంటిలో వచ్చే గ్లూకోమా వ్యాధి చాలా ప్రమాదకరమైందని అన్నారు. ప్రాథమిక దశలో వ్యాధి నివారించుకునేందుకు వైద్యం పొందక పోతే శాశ్వతంగా అంధులౌతారని అన్నారు. 40ఏళ్ల పైబడిన వారు గ్లూకోమా పరీక్ష చేయించుకోవాలని సూచించారు. బిపి, షుగరు ఉన్న వాళ్ళలో ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని అన్నారు. తమ హాస్పిటల్‌లో కంటికి సంబంధించిన అన్ని రకాల పరీక్షలు అనుభవజ్ఞులైన డాక్టర్లచే చేయనున్నట్లు మేనేజర్ కిషోర్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ నరేష్, డాక్టర్ కేశవ, వీరబాబు, మార్కెటింగ్ మేనేజర్ రాజేష్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

పద్మవాతికి నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఎ ఏలూరి

పద్మావతికి నివాళి అర్పించిన ఏలూరి

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని సూదివారిపాలెంలో గోరంట్ల పద్మావతి దశదిన కర్మకు స్థానిక ఎంఎల్ఎ ఏలూరు సాంబశివరావు హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆమె భర్త అమ్మయ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో గోరంట్ల వీరయ్యతో పాటు గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త చిలకలూరిపేట, గణపవరం గ్రామానికి చెందిన ధనలక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ ఎండి పేర్ని వీరనారాయణ, అతని సోదరుడు నాగేశ్వరరావు, సర్పంచ్ గోరంట్ల శ్రీనివాసరావు, కాంట్రాక్టర్ కృష్ణయ్య పాల్గొన్నారు.

తహశీల్దారుగా కృష్ణకాంత్

ప్రజాశక్తి - వేటపాలెం

తహశీల్దారు కృష్ణకాంత్

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పి కృష్ణ కాంత్ తహశీల్దారుగా శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది బొకేలు అందించి సాధర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల కలెక్టరేట్లో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా పని చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలున్న తనను నేరుగా కలిసి తెలపవచ్చని చెప్పారు. విధి నిర్వహణలో సిబ్బంది ఎలాంటి అలసత్వం వహించిన సహించేది లేదని హెచ్చరించారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా విఆర్ఓ అసోసియేషన్ అధ్యక్షులు శివారెడ్డి, చల్లారెడ్డిపాలెం విఆర్ఓ కోటేశ్వరరావు తహశీల్దారును కలిసి అభినందించారు.

పౌష్టికాహారంపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - కారంచేడు

అంగనవాడి పక్షోత్సవాల సందర్భంగా పోషణ పక్వాడ కార్యక్రమం శనివారం నిర్వహించారు. స్థానిక ఎంపీయుపి పాఠశాల్లో 6, 7తరగతి పిల్లలకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. నీరు, పారిశుద్ధ్యంపై పోటీలు నిర్వహించారు. నీరు, పారిశుద్ధ్య నిర్వహణ వలన మానవులకు జరిగే ఉపయోగాలను సూపర్వైజర్ హిమబిందు విద్యార్థులకు వివరించారు. చెట్లు, మొక్కలు మానవ జీవితానికి ఎంత ముఖ్యమో బోధించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా శారీరక ఆరోగ్యం బాగుంటుందని చెప్పారు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకోడం ద్వారా పుట్టే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. కిషోర బాలికల్లో పౌష్టికాహారం తీసుకోవడం అవసరమని అన్నారు. చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జి శ్రీనివాసరావు, ఉషారాణి, తారా, జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు మస్తాన్ బి, పద్మ, శ్రీరామ్ కుమారి పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని బోడవాడలో పోషణ పక్వాడ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పిల్లలకు పౌష్టికాహారం, వ్యాధి నిరోధక టీకాల గురించి ప్రాథమిక పాఠశాల పిల్లలకు క్విజ్ పోటీలు నిర్వహించారు. తల్లులు, గర్భవతులు, బాలింతలకు రక్తహీనత నివారించడానికి ఎలాంటి ఆహారం తీసుకోవాలి, పుట్టినప్పటి నుండి పిల్లలకు ఏవిధమైన టీకాలు అందించాలనే విషయాలపై అవగాహన కల్పించారు. సకాలంలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రక్తహీనత లేకుండా చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సిడిపిఓ జి సుభద్ర, హెల్త్ సూపర్వైజర్ బాబు, ఏఎన్ఎం హెచ్‌పి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

పంగులూరు : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, చిన్నపిల్లలకు పుష్టికరమైన ఆహార పదార్థాలను అందిస్తున్నామని కొరిశపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కృష్ణకుమారి అన్నారు. తమ ప్రాజెక్టు పరిధిలోని అద్దంకి, పంగులూరు, కొరిశపాడు మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సంపూర్ణంగా పౌష్టికాహార పదార్థాలు ఇస్తున్నట్లు తెలిపారు. శనివారం జరిగిన పౌష్టికాహార వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, చిన్నపిల్లలకు అవసరమైన రాగులు, జొన్నలు, కొర్రలు, మినుములు మొదలైన పుష్టికరమైన చిరుధాన్యాలతో వంటలు తయారు చేసి పెట్టినట్లు తెలిపారు. ఇవి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఆకుకూరలు, కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఆకుకూరల్లో మాంసకృతులు కూడా ఉంటాయని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతోపాటు ఆరోగ్య విషయాల్లో కూడా జాగ్రత్త తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే బాలింతలు, గర్భిణీ స్త్రీలు, కిషోర్ బాలికలు కూడా సిబ్బందికి సహకరించాలని కోరారు. 15 రోజులపాటు జరిగే పోషకాహార వారోత్సవాల్లో పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంగులూరు సెక్టార్ సూపర్వైజర్ జయప్రద, పంగులూరు, మల్లవరం, ఆరికట్లవారిపాలెం గ్రామాల్లోని అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పర్చూరులో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

పోషకాహార పక్షోత్సవాల్లో కొరిసపాడు సిడిపిఓ కృష్ణకుమారి

రైతుభరోసా కేంద్రాలతో ప్రయోజనం

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

సచివాలయాలకు అనుబంధంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లీనిక్ సెంటర్లు రైతులు, ప్రజలకు అండగా ఉంటాయని రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామ పంచాయతీలో నూతన నిర్మించిన రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ సెంటర్ భవనాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడిన గ్రామంగా సోమరాజుపల్లి ఉందన్నారు. ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. హెల్త్ క్లీనిక్ సెంటర్‌లో అన్ని రకాల వైద్య సేవలు అందుతాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు ఉపయోగ పడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో అందరూ కలిసికట్టుగా పని చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి యన్నాబత్తిన సరోజ, వైస్‌ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు యన్నాబత్తిన వెంకటేశ్వరరావు, డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్, వేల్పుల మాలకొండయ్య, వేల్పుల పెదబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండపి : గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల శ్రేయస్సు కోసం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర పురపాలక మంత్రి, వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని స.ఉప్పలపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రం, హెల్‌క్లీనిక్ భవనాలను శనివారం ప్రారంభించారు. తొలుత గ్రామంలోని వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కూలీలతో మంత్రి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

శింగరాయకొండ భవన ప్రారంభోత్సవంలో మంత్రి సురేష్

ఈ కార్యక్రమంలో స్త్రీశిశు సంక్షేమ సంఘం ఛైర్మన్, జడ్‌పిటిసి మారెడ్డి అరుణ వెంకటాద్రిరెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకుడు డాకా పిచ్చిరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు : మండల పరిధిలోని తెల్లబాడు, దొడ్డవరం గ్రామంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేరుగ నాగార్జున పలు అభివద్ధి పనులను ప్రారంభించారు. తొలుత వైఎస్‌ఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించి రైతు భరోసా కేంద్రం, సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపిటిసి ఉన్నం ప్రసీద మంత్రి నాగార్జునను శాలువాతో సత్కరించారు. అనంతరం నందిపాడు గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి, జడ్‌పిటిసి తేళ్ల పుల్లారావు, జెసిఎస్ ఇన్‌ఛార్జి బత్తుల శ్రీనివాసరావు, కొత్త సుమన్, ఎపిటిసి మేరిగ పద్మ, మేరిగా చిన్న వెంకటేశ్వర్లు, నందిపాడు సర్పంచి అరుణ శ్రీకాంత్ , నందిపాడు సొసైటీ ఛైర్మన్ అప్పయ్య, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కనిగిరి : సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటివద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నట్లు వైసిపి కనిగిరి నియోజక

మద్దిపాడులో భవన ప్రారంభోత్సవంలో మంత్రి నాగార్జున

వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని తుమ్మకుంట గ్రామపంచాయతీ నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నెరవేర్చిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎన్నికల పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ ,కనిగిరి జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి , ఎంపిపి దంతులూరి ప్రకాశం , సర్పంచి ఇండ్ల రత్తమ్మ ఓబులేసు, వైసిపి నాయకులు వెంకట్రావు, శివరామయ్య ,సుధాకర్ ,ఇశ్రాయేలు ,శ్రీను బాల నరసయ్య ,రామయ్య, బాలంకయ్య ,పెద్ద పుల్లయ్య,చిన్న పుల్లయ్య, బాలయ్య, లక్ష్మయ్య, శ్రీను, కష్ణయ్య, లక్ష్మయ్య , ఓబయ్య, ఓబులేసు, నాగయ్య ,రామయ్య తదితరులు పాల్గొన్నారు.

కొమరోలు : మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయం, హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రం భవనాలను ఎంపిపి కావూరి అమూల్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బిజెపి కూటమిని ఓడించండి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి కూటమిని, వైసిపి ఓడించి ఇండియా కూటమిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకుడు చెన్నయ్య, సిపిఎం మండల కార్యదర్శి టంగుటూరి సత్యనారాయణ కోరారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో గత పది సంవత్సరాల నుంచి దేశాన్ని మతతత్వ బిజెపి పరిపాలిస్తున్న నేపథ్యంలో సామాన్య ప్రజానీకానికి మేలు జరగలేదన్నారు.

మాట్లాడుతున్న ఇండియా కూటమి నాయకులు

మత విద్వేషాలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మేలు చేస్తూ దేశ లౌకిక వ్యవస్థకు ముప్పు తెస్తున్న పరిణామాలను ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాబోవు ఎన్నికలలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం దేశంలోని ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు కూటమిగా ఏర్పడినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి అన్ని సందర్భాలలో సహకారం అందిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు దేవెండ్ల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకష్ణారెడ్డి, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, నక్కా తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వెంకాయమ్మ

తాగునీటి పథకానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-దర్శి

దర్శి నగర పంచాయతీ ప్రజల దాహార్తిని తీర్చేందుకు తాగునీటి పథకం ఏర్పాటు కోసం రాష్ట్రప్రభుత్వం రూ.120 కోట్లు మంజూరు చేసింది. అందులో భాగంగా స్థానిక ఎన్‌ఎపి కార్యాలయం వద్ద తాగునీటి పథకానికి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే, వైసిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ వై.మహేశ్వరరావు, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పొన్నలూరు

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. మండల పరిధిలోని మేకపాడు గ్రామంలో తెలుగు యువత నాయకులు కాటూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మాజీ సర్పంచి కాటూరి వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ పాపినేని ప్రసాద్, కాటూరి సుబ్బారావు, కాటూరి లక్ష్మీ నారాయణ, కాటూరి వెంకటేశ్వర్లు, కాటూరి గురవయ్య, కాటూరి ప్రసాద్, కాటూరి మాల్యాద్రి శనివారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అదష్టం దామచర్ల కుటుంబానికి కల్పించిన ప్రజలందరికీ కతజ్ఞతలు తెలిపారు. ఈ

టిడిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే స్వామి

కార్యక్రమంలో టిడిపి పరిశీలకులు భేరి పుల్లారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ అధ్యక్షుడు మండవ ప్రసాద్, నాయకులు కర్ణా కోటిరెడ్డి, పిల్లి వెంకట నారాయణరెడ్డి, సన్నమూరి నరసింహారావు, కాటూరి మాధవరావు, ఉన్నం బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వజ్జా శ్రీనివాసరావు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-ముండ్లమూరు

రాజంపల్లి వైసిపి మాజీ సర్పంచి వజ్జా నారాయణమ్మ కుటుంబం తమ అనుచరులతో కలసి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో తాడేపల్లిలో చంద్రబాబు సమక్షంలో శనివారం టీడీపీలో చేరారు. తూర్పు వెంకటాపురం పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ వజ్జా శ్రీనివాసరావు, రాజంపల్లి వైస్ సర్పంచి వజ్జా నాగమణి, వారి అనుచరులు సుమారు 120 కుటుంబాల వారు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

యర్రగొండపాలెంలో...

యర్రగొండపాలెం : యర్రగొండపాలెంకు చెందిన విశ్రాంత ఉద్యోగులు షేక్ ఖాసిం, నాలి వెంకటేశ్వర్లు, మెకానిక్ సుభాని తమ అనుచరులతో శనివారం టిడిపిలో చేరారు. స్థానిక కార్యాలయంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు సమక్షంలో వారు పార్టీ చేరారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, కామేపల్లి వెంకటేశ్వర్లు, షేక్ వలి, తోటా మహేష్ నాయుడు, కాయకాకుల సుబ్బయ్య, ఒంగోలు ఆదిరెడ్డి, కంచర్ల కాశయ్య, షేక్ మస్తాన్‌వలి, గోళ్ల సుబ్బారావు, బోడా చెన్న వీరయ్య పాల్గొన్నారు.

పాఠశాలకు సామగ్రి అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని పి.నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆర్‌ఎల్ పురం పంచాయతీ పరిధిలోని ఎపి మిడ్‌వెస్ట్ కంపెనీ ఆధ్వర్యంలో రెండు కంప్యూటర్లు, వాటర్ ప్లాంట్, 8 టేబుల్స్, హెచ్‌ఎం టేబుల్, 15 కుర్చీలు, ఫ్యాన్లు 4, రెండు ఇన్వటర్లు, బ్యాటరీలు అందజేశారు. ఈ సందర్భంగా ఎపి మిడ్‌వెస్ట్ కంపెనీ అధినేత రామచంద్రారెడ్డి,జనరల్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తమ కంపెనీ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధిలో భాగంగా పాఠశాలకు కనీససౌకర్యాలు కల్పి స్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని చదువులలో రాణించాలన్నారు. పాఠశాలకు అవసరమైన వంటగదిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు బి.ఏసుదాసు, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్నులు పంపిణీ

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండల పరిధిలోని అయ్యాలూరివారిపల్లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గ్రామ యువ నాయకుడు తిరుపతి ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రరెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, రమణారెడ్డి, మస్తాన్, రవి, మాల్యాద్రి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

గిద్దలూరు తహశీల్దారు కార్యాలయం వద్ద విశ్రాంత ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. విశ్రాంత సంఘ అధ్యక్షుడు జి.రవీంద్రనాథ్ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు ఎం. భాస్కర్ రెడ్డి,బి.పిచ్చిరెడ్డి, జి.శ్రీనివాసులు, సి.సుబ్బారెడ్డి, మురళీమోహన్ రెడ్డి , వెంకటస్వామి, పేరయ్య, కె. కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో మసీదుకు శంకుస్థాపన చేస్తున్న పెద్దలు

జగనన్న కాలనీల్లో ప్రార్థనా స్థలాలు

ప్రజాశక్తి - బాపట్ల

జగనన్న కాలనీలో ముస్లిం ప్రార్థన మందిరాలకు ఎంఎల్ఎ కోన రఘుపతి స్థలం కేటాయించారు. పట్టణంలో మూలపాలెం (వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాలనీ) ప్యాడిసన్‌పేట (కోన ప్రభాకరరావు కాలనీ) బెతనీ కాలనీ (కోన పద్మావతి జగనన్న కాలనీ)లో ప్రార్థన మందిరాలకు కేటాయించిన స్థలాల్లో ముస్లిం మత పెద్దలు శనివారం మసీదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చర్చి, ఇతర ప్రార్థన మందిరాలకు సైతం స్థలాలను కేటాయించినట్లు ఆయా వర్గాల ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమాల్లో అంజుమన్ కమిటీ నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

సమావేశంలో మాజీ మంత్రి ఆనందబాబు

సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - వేమూరు

చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడిలో జరిగే టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి బహిరంగ సభ జయప్రదం చేయాలని వేమూరు టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం జరిగిన ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీ హాజరవుతారని తెలిపారు. మూడు పార్టీల కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, మైనేని మురళీకృష్ణ, కనగాల మధుసూధన ప్రసాద్, జనసేన ఇన్‌ఛార్జి ఉసా రాజేష్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం బోర్డు ఏర్పాటు చేస్తున్న ఎఒ

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో మినుములు, పెసలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎఒ టి బాలాజీ గంగాధర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ ద్వారా ఏర్పాటు చేసే ఈ సెంటర్ల ద్వారా గిట్టుబాటు ధరకు రైతుల వద్ద నుండి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. పెసలు క్వింటా రూ.8558, మినుములు క్వింటా రూ.6950 చొప్పున కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మద్దతు ధరకు తమ పంటలను అమ్ముకోవాలని సూచించారు. అమ్మదలచిన రైతులు తమ సమీప రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ మేరకు అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన బోర్డులను ఆయన పరిశీలించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బయటి మార్కెట్లలో మోసపోవద్దని సూచించారు. అపరాల సాగు రైతులు అందరూ ఆర్‌బికెల్లో సంప్రదించాలని కోరారు.

టిడిపిలో చేరిన పాలేటి రామారావు

ప్రజాశక్తి - చీరాల

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డితో కలిసి మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో ఆ పార్టీలో చేరారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో అనుచరులతో కలిసి టిడిపిలోకి వెళ్లారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారికి కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించారు.

టిడిపిలోకి చేరిన పాలేటి రామారావు

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ఇంకొల్లులో పరీక్షల ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలో 10వ తరగతి పరీక్షలు ఈనెల 18నుండి 27వరకు జరుగుతున్నాయని ఎంఇఒ పివి రాఘవరావు, ఎ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఇంకొల్లు జెడ్‌పి ఉన్నత పాఠశాల, ఆదర్శ హై స్కూల్, శ్రీ గౌతమి హై స్కూలు, పావులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల, పూసపాడు హైస్కూలు, ఎన్ఆర్‌విఎస్ఆర్ గరల్స్ హై స్కూల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 855మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. కేంద్రాల్లో వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు.

యద్దనపూడి : పదో తరగతి పరీక్షలు నిర్వహించే ఉపాధ్యాయులకు (ఇన్విజిలేటర్ల) స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ గోపి మాట్లాడారు. విధులకు హాజరు అయ్యే సిబ్బందికి సూచనలు చేశారు. పరీక్ష కేంద్రంలో తీసు కోవలసిన జాగ్రత్తలు వివరించారు. విద్యార్థులు భయం లేకుండా పరీక్షలు వ్రాసే విధంగా పిల్లలకు ధైర్యం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రం చీఫ్ జి శివలింగారావు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల శిక్షణలో మాట్లాడుతున్న ఎంఇఒ గోపి

చీరాల సీటు సిఎంకు గిఫ్ట్‌గా ఇస్తా

వైసిపి నియోజకవర్గ అభ్యర్థి కరణం వెంకటేష్

ప్రజాశక్తి - చీరాల

సీఎం జగన్మోహన్‌రెడ్డి తనపై నమ్మకంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారని వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు అన్నారు. వైసీపీ అధిష్టానం తన పేరును ప్రకటించడంతో ఆయన అనుచరులు, నాయకులు, కార్యకర్తలు, రామకృష్ణ పురంలోని వైసిపి కార్యాలయం నుండి భారీ ర్యాలీ శనివారం నిర్వహించారు. స్థానిక గడియార స్థంభం సెంటర్‌కు చేరుకొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రజలు అందరూ తనకు అండగా ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తనకు సహకరించి తనను గెలిపించాలని కోరారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. గతంలో అనేక మంది తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారాని చెబుతుంటే నవ్వుకునే వాడినని, ప్రచారాలు చేసిన వారే చివరకు నవ్వుల పాలయ్యారని అన్నారు. తమ నాయకులు, అనుచరులు, కార్యకర్తలు, ప్రజలందరి సహకారంతోనే తనకు వైసిపి అభ్యర్థిగా అవకాశం వచ్చిందని అన్నారు. కావున తన గెలుపుకు అందరూ సహకరించాలని కోరారు. ఆయన వెంట మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల చేసిన బాబు పాల్గొన్నారు.

ఆనందోత్సాహంలో వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్

సంతమాగులూరు : అద్దంకి వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా పానెం చినహనిమిరెడ్డి పేరు ప్రకటించడంతో మండలంలోని పుట్టావారిపాలెంలోని వైసిపి కార్యాలయంలో హనిమిరెడ్డి సోదరుడు కైపు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శనివారం సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కారసాని కోటిరెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ విప్పల ముసలారెడ్డి పాల్గొన్నారు.

సంబరాలు చేసుకుంటున్న వైసిపి కార్యకర్తలు



చేయూత చెక్కులు పంపిణీ చేస్తున్న యడం బాలాజీ

చేయూత చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

చేయూత చెక్కులను డ్వాక్రా మహిళలకు స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో వైసిపి ఇన్‌ఛార్జి యడం బాలాజీ శనివారం అందజేశారు. రూ.29కోట్ల ఆరు లక్షలు వారి ఖాతాలకు జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడారు. మాట తప్పని, మడిమ తిప్పని సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వరుసగా నాలుగు విడతలు ఆసరా నగదును మహిళల ఖాతాలకు జమ చేసి ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. రూ.18700 చొప్పున 4 విడతల్లో నియోజక వర్గానికి రూ.203కోట్లు జమ చేసినట్లు తెలిపారు. ఇలాంటి సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే తిరిగి జగన్మోహన్‌రెడ్డిని సిఎంగా గెలిపించాల్సిన బాధ్యత ఉందని వివరించారు. సమావేశం జరుగుతున్న సమయంలో ఇడుపులపాయలో శాసన సభ, పార్లమెంట్ అభ్యర్థుల ప్రకటన చేయడం, అందులో పర్చూరు అభ్యర్థిగా యడం బాలాజీని ప్రకటించడంతో ఒక్కసారిగా సమావేశంలో సంబరాలు చేసుకున్నారు. అనంతరం తనను గెలిపించి శాసన సభకు పంపించాలని కోరారు. ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆరు మండలాల ఎంపీపీలు, జెసిఎస్ కన్వీనర్లు, జెడ్పీటీసీలు, వైసిపి మండల కన్వీనర్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ళు ఎపిఎం, నాయకులు కొల్లా వెంకటరావు, గాజుల రమేష్, గెరా రవీంద్రనాథ్, గాదే సురేష్, పి రాంబాబు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

పట్టణంలో ఫ్లెక్సీల తొలగింపు

ప్రజాశక్తి - బాపట్ల

ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో పట్టణంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఇతర ఫ్లెక్సీలను మునిసిపల్ సిబ్బంది శనివారం తొలగించారు. పట్టణంలోని గుంటూరుఫ్లై ఓవర్, జమ్ములపాలెం ఫ్లైఓవర్‌పై విద్యుత్ స్తంభాలకు కట్టిన ఫ్లెక్సీలతో పాటు పట్టణంలో అనేక ప్రాంతాల్లో ఉన్న ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారుల సూచనలు మేరకు సిబ్బంది తొలగించారు.

ఫార్మసీ విద్యార్థులకు వీడ్కోలు

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఫార్మసి ఆఖరి సంవత్సరం విద్యార్థులకు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు వీడ్కోలు సభ నిర్వహించారని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ వివి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో హెల్త్ కేర్ ఇండస్ట్రీలో ఫార్మసి 3వ స్థానంలో ఉందని, భారత దేశం 10లక్షలకుపైగా ఫార్మసిస్టులు తమసేవలను అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు నాలుగేళ్ల ఫార్మసి చదివేటప్పుడు ఎంత క్రమశిక్షణతో మెలిగారో అదే క్రమశిక్షణతో ఫార్మసి విద్య పూర్తి అయిన తరువాత జీవితంలో పురోభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. విద్యార్థులు జన్మనిచ్చిన తల్లితండ్రులను, విద్య నేర్పిన గురువులను, పుట్టిన వూరిని మరచిపోరాదని సూచించారు. విద్యార్థులు కాలేజి విడిచి వెళ్తుతున్నందుకు ఒకప్రక్క విచారంగాను మరొక ప్రక్క వారి లక్ష్యాలను సాధిస్తున్నందుకు ఆనందంగాను ఉన్నదన్నారు. విద్యార్థులు తమ హృదయాల్లో చెరగని ముద్రవేశారని అన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ డైరక్టర్ సి సుబ్బారావు, ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ మొయిద వేణు గోపాలరావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయి ప్రారంభం

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

నూతన కొళాయిలను ప్రారంభిస్తున్న ఎంపి మోపిదేవి

ప్రజాశక్తి - రేపల్లె

నియోజకవర్గంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు చేపట్టామని, అందులో భాగంగానే పేటేరు పంచాయతీలో మంచినీటి బోరు ఏర్పాటు చేశామని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. పేటేరులోని ఆంజనేయ కాలనీ వాసుల దాహార్తిని తీర్చేందుకు పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన నూతన పైపులైను నిర్మాణంను శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేటేరులో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జలజీవన్ మిసన్ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటిని సరఫరా చేస్తున్నామని అన్నారు. గ్రామంలో సిసి రహదారి నిర్మాణం, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి సకల సౌకర్యాలను ప్రజల చెంతకే తెస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ కనపర్తి వసుమతి మాట్లాడుతూ ఆంజనేయ కాలనీ ఏర్పడి 20ఏళ్ల అవుతుందని అన్నారు. గత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కాలనీ ప్రజలు వేసవిలో తీవ్ర తాగునీటి ఎద్దడని ఎదుర్కొన్నట్లు చెప్పారు. పైపులైన్ల ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు పంచాయతీ సంబంధించిన రూ.4లక్షల ప్రత్యేక నిధులతో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో జరిగిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గణేష్, బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, గ్రామ ఇన్చార్జి కనపర్తి రవికిరణ్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావు లక్ష్మీ, నెహ్రూ ప్రభాకరరావు పాల్గొన్నారు.

గాంధీజీ, పొట్టిశ్రీరాములు, రోశయ్య విగ్రహాల ఆవిష్కరణ

నేతల విగ్రహాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - రేపల్లె

దేశ ఔన్నత్యాన్ని చాటిన మహనీయులను స్మరిస్తూ విగ్రహాలను పట్టణంలో ఏర్పాటు చేయటం అభినందనీయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. పట్టణంలోని ఓల్డ్ టౌన్ అంకమ్మ చెట్టు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ గాంధీజీ, ముఖ్యమంత్రి డాక్టర్ కొణిజేటి రోశయ్య, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఆయన శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు చేసిన త్యాగాలను భావితరాలకు తెలియజేసేందుకే విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. మహనీయుల ఆశయాలు, ఆలోచనలే పునాదిగా వైసీపీ ఆవిర్భవించిందని అన్నారు. రానున్న ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న పోరాటమని అన్నారు. ఈ యుద్ధంలో సీఎం జగన్ పక్షాన ప్రజలే పోరుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓటు వేయండమ్మా అని అడిగే ధైర్యం రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌కు తప్ప మరెవ్వరికి లేదన్నారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ ఈపూరి గణేష్, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా, వైస్ చైర్మన్ కాశీ విశ్వనాథ గుప్తా పాల్గొన్నారు.

లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తులు

లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కారం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయలోక్ అదాలత్ నిర్వహించారు. రెండు కోర్టుల్లో సీసీఐ, ఐపీఎస్ కేసులు 28, చెక్ బౌన్స్ కేసులు మూడింటిలో రూ.14.60లక్షలకు పరిష్కరించారు. గృహహింసగేసు ఒకటి, భరణం కేసులు 3, కేసు ఒకటి రూ.46,400 డీఎస్ మనీ కేసులు నాలుగు, రూ.8.40లక్షలు రికవరీ చేశారు. శాశ్వతభరణం కేసులు ఐదు రూ.21.21వేల చొప్పున మొత్తం 45కేసులు పరిష్కరించారు. మొత్తం విలువ రూ.45లక్షల రాబట్టారు. సీనియర్ సివిల్ జడ్జి కుమారి కె ప్రశాంతి, జూనియర్ సివిల్ జడ్జి పి శాంతి ప్రిసైడింగ్ అధికారులుగా వ్యవహరించారు. ఈసందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడారు. రాజీ మార్గంలో కేసులు పరిష్కారం చేసుకోవడం ద్వారా డబ్బు, సమయం ఆదా అవుతాయని అన్నారు. కోర్టుల్లోనూ కేసుల పరిష్కారం ద్వారా కోర్టు సమయం కలిసి వస్తుందని చెప్పారు. కక్షిదారులను రాజీ మార్గంలో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, పోలీసులు చొరవ తీసుకుని ప్రోత్సహించాలని సూచించారు. లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు రావి రమేష్ బాబు, రావి సత్యనారాయణ, సిహెచ్ రమణి, డి రాఘవయ్య చౌదరి, తులసి రాజేషు ధనలక్ష్మి, న్యాయవాది మండవ వీరాంజనేయులు, మేక రవీంద్రనాద్‌రెడ్డి పాల్గొన్నారు.

కరణం వెంకటేష్‌తో యడం బాలాజీ

వెంకటేష్‌ను కలిసిన బాలాజీ

ప్రజాశక్తి - చీరాల

ఎంఎల్ఏ కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల వైసిపి శాసన సభ అభ్యర్థి కరణం వెంకటేష్ బాబును రామకృష్ణాపురంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో వైసిపి పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీ మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపారు. చీరాల, పర్చూరు నియోజకవర్గాల అభ్యర్థులు ఇద్దరూ ఇలా కలవడం ఆసక్తిగా మారింది. గత ఎన్నికల్లో కరణం బలరామకృష్ణమూర్తి గెలుపుకు సహకరించిన బాలాజీకి పర్చూరు నియోజకవర్గంలో కరణం సహకారం అందిస్తారని భావిస్తున్నారు.

చంద్రబాబు సమక్షంలో టిడిపిలోకి బాచిన

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన గరటయ్య

ప్రజాశక్తి - అద్దంకి

ఉండవల్లిలోని చంద్రబాబు స్వగృహంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్ఏ బాచిన చెంచు గరటయ్య, ఆయన తనయుడు, శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య టీడీపీలో చేరారు. టిడిపి కండువా కప్పి సాదరంగా చంద్రబాబు ఆహ్వానించారు. వీరితోపాటు రైతు విభాగం జిల్లా అధ్యక్షులు, బల్లికురవ మండల అధ్యక్షులు చింతల పేరయ్య చౌదరి, పంగులూరు టిడిపి అధ్యక్షులు, వైస్ ఎంపీపీ యర్రం శ్రీనివాసరెడ్డి, సంతమాగులూరు టిడిపి అధ్యక్షులు చింత రామారావు, కొరిశపాడు టిడిపి అధ్యక్షులు రావి శ్రీధర్, పంగులూరు జడ్పీటీసీ రాయిని ప్రమీల సుబ్బారావు, కొరిశపాడు ఎంపీపీ సాధినేని మస్తానరావు, అద్దంకి పట్టణ నాయకులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ సంధిరెడ్డి రమేష్, 19 వార్డ్ కౌన్సిలర్ యేజెండ్ల నాగరాజు, అద్దంకి పట్టణం 18వార్డ్ మహిళా నాయకురాలు కావూరి నాగమ్మ, తూర్పు కొప్పెరపాడు సర్పంచ్ యనికపాటి శ్రీను, బొమ్మనంపాడు ఎంపీటీసీ కామేపల్లి హనుమంతరావు, అలవలపాడు సర్పంచ్ షేక్ జక్రయ్య, కశ్యపురం సర్పంచ్ దూళిపాళ్ళ వెంకటరావు, నక్కబొక్కలపాడు సర్పంచ్ దూళిపాళ్ళ బుల్లి రామయ్య, కె రాజుపాలెం సర్పంచ్ అమరనేని రమేష్, ఎంపీటీసీ గుంజి జీవరత్నం, రైతు నాయకులు దీవె రామాంజనేయులు, మాజీ చైర్మన్ చింత శ్రీధర్, మాజీ ఎంపీపీ గోరింట్ల శివాజీ, చందలూరు నాయకులు పెంట్యాల వీరాంజనేయులు, సుధాకర్, గుండపనేని సుబ్బారావు, జనకవరం రావూరి రంగారావు, చిలుకూరి సాంబశివరావు, జాగర్లమూడి సుబ్బారావు, పంగులూరు యువ నాయకులు నాని, చిలుకూరి హరికృష్ణ, అలవలపాడు సీనియర్ నాయకులు మొచ్చు సుబ్బారావు, కాటూరి శ్రీనివాసరావు, మన్నే శ్రీను, మన్నే సిద్దార్థ, మన్నే వేణు, పబ్బ అఖిల్, నీలం నాగేంద్ర, రవి, రాజ్ కుమార్ టిడిపిలో చేరారు.

పంగులూరు : జడ్పిటిసి రాయిని ప్రమీల వెంకట సుబ్బారావు శనివారం టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. మండలంలోని పలువురు నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు రావూరి రంగారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, వైసిపి మాజీ మండల కన్వీనర్ ఎర్రం శ్రీనివాసరెడ్డి, తూర్పు కొప్పెరపాడు సర్పంచ్ ఎనికపాటి కళ్యాణి శ్రీనివాసరావు, అలవలపాడు సర్పంచ్ షేక్ జకరయ్య, కశ్యాపురం సర్పంచ్ దూళిపాళ్ల వెంకటరావు, అలవలపాడు సీనియర్ నాయకులు ముచ్చు సుబ్బారావు, వైసీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు చిలుకూరి సాంబశివరావు తదితరులు టిడిపిలో చేరారు.

భట్టిప్రోలు పంచాయతీలో రూ 2.33 కోట్ల అవినీతి

సమావేశంలో టి సాయిబాబు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలు మేజర్ పంచాయతీలో గడచిన ఐదేళ్ల కాలంలో రూ.2.33కోట్ల అవినీతి జరిగిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తనుగుంట్ల సాయిబాబా ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019-2024 మధ్య కాలంలో పంచాయతీకి వివిధ రూపాల్లో అందిన ఆదాయ వనరులు వాటిలో చేసిన ఖర్చులు లెక్క చూస్తే ఇప్పటివరకు రూ.2.33కోట్ల అవినీతి జరిగిందని అన్నారు. పంచాయతీకి ప్రతి ఏట ఇంటి పన్ను నిమిత్తం రూ.45లక్షలు, కులాయి పన్నుల నిమిత్తం రూ.12లక్షలు, ఆశీలు పాట ద్వారా రూ.4.5లక్షలు, షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా రూ.5లక్షలు, రిజిస్ట్రేషన్ సర్చార్జీలు రూపంలో రూ.5లక్షలు, లైసెన్స్ ఫీజులు రూ.2లక్షలు, చేపల పాటల ద్వారా రూ.3.5లక్షలు, చిల్లర జమలు రూ.లక్ష చొప్పున మొత్తం రూ.77లక్షలు ఆదాయ వస్తుందని అన్నారు. ఇవి కాక 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.65లక్షలు కలిపి ఏడాదికి రూ.కోటి 42 లక్షలు పంచాయతీకి జమవుతుందని అన్నారు. ఈ ఆదాయంలో ఏడాదికి సిబ్బంది జీతాల రూపంలో రూ.37.82లక్షలు, కరెంటు బిల్లులకు రూ.9.24 లక్షలు, కార్యాలయానికి అవసరమైన సామాగ్రి కొనుగోళ్లకు రూ.14లక్షలు, ఇతర ఖర్చులు రూ.6.36లక్షలు, మార్కెట్ వెనక సిసి రహదారికి రూ.17లక్షల కలిపి మొత్తం రూ.85.32లక్షలు ఖర్చు అయ్యిందని అన్నారు. దీని ప్రకారం సంవత్సరానికి ఉండవలసిన నిల్వ రూ.56.67లక్షలు ఉండగా ఐదేళ్లలో రూ.2.83కోట్లు నిల్వ ఉండాల్సి ఉందన్నారు. దీనిలో రూ.1.63కోట్లు కాగా ఇంకా రూ.1.19కోట్లు ఖర్చు మిగిలి ఉందన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా డ్రా చేసిన వాటిలో భాను ఎంటర్ప్రైజెస్ కింద రూ.12.58లక్షలు, గంగ ఎంటర్ప్రైజెస్ కింద రూ.2.39లక్షలు, శాన్వ ఎంటర్ప్రైజెస్ రూ.55.62లక్షలు, భానుతేజ ట్రేడర్స్ రూ.2.43లక్షలు, జెసిబి ఆయిల్ ఖర్చుల నిమిత్తం రూ.3 లక్షలు, కార్యాలయ నిర్వహణ పద్దుకు రూ.14.38లక్షలు, కార్యాలయ ఖర్చులకు రూ.23.12లక్షలు చొప్పున వినియోగించినట్లుగా ఎలాంటి బిల్లులు, ఓచర్లు లేకుండానే స్వాహా చేశారని ఆరోపించారు. ఐదేళ్ల కాలంలో రూ.2.33కోట్లు అవినీతి జరిగినట్లుగా నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. వీటిలో రూ.3.14కోట్లకు ఆడిటర్ అభ్యంతరాల విలువ ఉందని, 427 అభ్యంతరాల సంఖ్య కింద నమోదైనట్లు చెప్పారు. 2019 నుండి 24 వరకు పంచాయతీలో జరిగిన రూ.2.33కోట్ల అవినీతిపై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. దీనిపై రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారం చేపట్టిన అనంతరం ఎక్కడెక్కడ ఏమి జరిగిందో అన్న అవినీతి మొత్తాన్ని బయటికి తీస్తామని హెచ్చరించారు. వైసిపి అధికారానికి వచ్చిన తర్వాతనే గ్రామంలో అవినీతి పెరిగిందని ఆరోపించారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి అర్పిస్తున్న కౌన్సిలర్లు

పొట్టి శ్రీరాములు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - చీరాల

అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన సేవలు మరువలేనివని, ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని, చిరస్మరణీయలని పలువురు వైసీపీ కౌన్సిలర్లు అన్నారు. పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రామసుబ్బులు తనయుడు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పొత్తూరి సుబ్బయ్య, గుంటూరు ప్రభాకరరావు ఆధ్వర్యంలో ముక్కోణంపార్కు సెంటర్లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు.

మాజీ సర్పంచ్ కోటయ్య మృతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మాజీ సర్పంచ్ కోటయ్య

మండలంలోని ఆరేపల్లి మాజీ సర్పంచ్ మొగిలిపువ్వు కోటయ్య శనివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల వైసిపి ఇన్చార్జి డాక్టర్ ఈఊరి గణేష్, ఎంపీపీ రత్న ప్రసాద్, టిడిపి నాయకులు పూషదపు కుమారస్వామి, గ్రామ సర్పంచ్ మొగిలిపువ్వు కోటేశ్వరరావు, ఎమ్మెస్సార్, గ్రామస్తులు నివాళులు అర్పించారు. గ్రామాభివృద్ధికి కోటయ్య చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి

- 50 వేలు కంటే నగదు కలిగి ఉంటే సీజ్
- ఎన్నికల ఖర్చు వివరాలు అందించాలి
- ప్రెస్‌మీట్‌లో జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్ వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో శనివారం సాయంత్రం నాలుగు గంటల నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించటంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని, రాజకీయ పార్టీలు నియమావళిని కచ్చితంగా పాటించాలన్నారు. ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి అదే రోజు నుండి నామినేషన్స్ స్వీకరిస్తామని, ఏప్రిల్ 25 నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ అని తెలిపారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన జరుగుతుందని, 29న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అని తెలియజేశారు. మే 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహిస్తామని కలెక్టర్ వివరించారు. పోటీలో వున్న అభ్యర్థులు తప్పనిసరిగా కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను అవగాహన చేసుకొని

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

అందుకనుగుణంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సూచించారు. దేవాలయాలు, చర్చిలు, మసీదులు వంటి మతపరమైన ప్రదేశాల్లో రాజకీయ పార్టీలు ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. ప్రైవేట్ ప్రదేశాల్లో సంబంధిత యాజమాన్యాల నుండి అనుమతి తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీలు నిర్వహించే ప్రచార కార్యక్రమాల్లో, సమావేశాలలో పాల్గొనరాదన్నారు. మీడియాలో ఇచ్చే రాజకీయ ప్రకటనలకు సంబంధించి తప్పనిసరిగా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ(ఎంసిఎంసి) అనుమతి తీసుకోవాలన్నారు. రాజకీయ ప్రచారాలకు సంబంధించి కరపత్రాలు, వాల్ పోస్టర్స్ ముద్రించాలంటే తప్పని సరిగా అనుమతి తీసుకోవాల్సివుంటుందని కలెక్టర్ వివరించారు. నామినేషన్ దాఖలు చేసిన రోజు నుండి అభ్యర్థుల ఖర్చు లెక్కించడం జరుగుతుందన్నారు.

ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా అన్ని ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియామావళి పటిష్టంగా అమలుచేసేలా జిల్లాలోని 38 మండలాల్లో ఎంసిసి బృందాలను ఏర్పాటు చేసి వాటికి నోడల్ అధికారులను నియమించామన్నారు. జిల్లా స్థాయిలో, అన్ని నియోజక వర్గాల స్థాయిలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ పట్ల ప్రజలు ఏవైనా ఫిర్యాదులు చేయాల్సి వుంటే 1950 టోల్ ఫ్రీ నెంబర్ తో పాటు సి-విజిల్ కు అనుసంధానంగా జిల్లా కంట్రోల్ రూమ్‌లో 08592-288599 ఫిర్యాదు చేయవచ్చన్నారు. జిల్లాలో మొత్తం 8 నియోజక వర్గాల్లో మార్చి 16 నాటికి 18,11,614 మంది ఓటర్లు వున్నారని, అందులో పురుష ఓటర్లు 9,02,521 మంది, మహిళా ఓటర్లు 9,08,986 మంది, 107 థర్డ్ జండర్స్ ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొత్తం 2,183 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణకు సుమారు 14,700 మంది పోలింగ్ సిబ్బంది అవసరం ఉందన్నారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల పరిధిలో 263 మంది సెక్టార్ ఆఫీసర్లు, 40 మంది ఎంసిసి అధికారులు, 24 ఎఫ్ఎస్‌టి, 28 స్టాటిస్టిక్ సర్వెలెన్స్ టీమ్స్, 16 విఎస్‌టి, 8 వి.వి.టి, 8 మంది ఏఈఓ లను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ వివరించారు. సుమారు 6,857 మంది పోలీసు సిబ్బంది అవసరం వుందన్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా, సజావుగా ఎన్నికలు నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత, ఒంగోలు నగర డిఎస్‌పి కిశోర్‌బాబు పాల్గొన్నారు.

పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షల నిర్వహణ

అధికారులకు జేసీ ఆర్.గోపాలకృష్ణ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఈ నెల 17వ తేదీన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు కో-ఆర్డినేషన్ అధికారిగా ఉన్న ఆయన సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో 6,116 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరువుతున్నారని, వీరి కోసం ఒంగోలు మండలంలో 6, టంగుటూరు మండలంలో 2, చీమకుర్తి మండలంలో 1 చొప్పున మొత్తం 9 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొదటి పేపర్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండవ పేపర్ మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు జరుగుతుందన్నారు. ఉదయం పరీక్షకు గ్రేస్ పీరియడ్ 15 నిమిషాలతో కలుపుకుని 9.45 గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. మధ్యాహ్నం పరీక్షకు 15 నిమిషాల గ్రేస్ పీరియడ్ కలుపుకుని 1.45 గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని తెలిపారు. పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించడానికి 9 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 9 మంది లైజనింగ్ అధికారులను నియమించామన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆర్టీసి, విద్యుత్, పోలీస్, వైద్య శాఖలు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల ఉన్నతాధికారులను జెసి ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమం రద్దు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లాలో మరియు మండలాల్లో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎన్నికల కమిషన్ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ శనివారం విడుదల చేసిందని, దీంతో జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి రావటంతో స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలియజేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి స్పందనలో అర్జీలు ఇవ్వడానికి రావొద్దని కోరారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విఐపి ఫ్రీజర్ బాక్స్ నిర్వాహకులు కీలారి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఒంగోలు ట్రంకురోడ్డు, రిమ్స్ హాస్పటల్ దగ్గర శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ అబ్బూరి రవీంద్రబాబు మాట్లాడుతూ రోగులకు, ప్రజలకు అనువుగా ఉండే విధంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మానవత్వంతో కూడిన మంచి కార్యక్రమం అని నిర్వాహకులను అభినందించారు.

చలివేంద్రంలో ప్రారంభోత్సవంలో డాక్టర్ రవీంద్రబాబు

కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి, రెడ్ క్రాస్ మహిళా విభాగం నాయకురాలు కోసూరి శ్రీదేవి పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుని ఆదర్శంగా తీసుకోవాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పొట్టి శ్రీరాములును ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి కార్యక్రమం శనివారం జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. తెలుగు జాతి కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులు పొట్టి శ్రీరాములని కలెక్టర్ చెప్పారు. నిర్దేశించుకున్న లక్ష్యాలు చేరుకోవడానికి పట్టుదలతో ఉద్యమించారన్నారు. స్వాతంత్రం అనంతరం ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని వివరించారు. జాతి అభివద్ధిని కాంక్షిస్తూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఉండాలని అవిశ్రాంత ఉద్యమం చేశారన్నారు. తెలుగు ప్రజల మనోభావాలు కాపాడటానికే ఆయన నడిపిన ఉద్యమాలు చరిత్రలో నిలిచాయన్నారు. కార్యక్రమంలో జిల్లా

పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్


పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేస్తున్న బాలినేని

రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి వై.నర్సారెడ్డి, సహాయ బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేష్, సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు డివిఎస్ నాగరాజు, పర్యవేక్షకులు జిలాని బాషా పాల్గొన్నారు.

ఒంగోలు కలెక్టరేట్: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని శనివారం ఉదయం ఒంగోలులోని సివిఎన్ రీడింగ్ రూమ్ వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో సుబ్బారెడ్డి, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జగన్నాథరావు, వివిధ ఆర్య వైశ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సిఎఎను రద్దు చేయాల్సిందే..

పౌరసత్వ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.. రాజ్యాంగం కల్పించిన పౌరసత్వ హక్కులు, ఇతర హక్కులపై దాడి చేసేందుకే సిఎఎ చట్టాన్ని తెచ్చారని ప్రజాస్వామ్యవాదులంటున్నారు. 2019లో తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టాన్ని ప్రజలందరూ ఐక్యంగా తిప్పికొట్టడంతో అప్పుడు కేంద్రం వెనక్కి తగ్గింది. మళ్లీ ఎన్నికల ముందు సిఎఎ తీసుకురావడం ఎన్నికల్లో ప్రజల మధ్య చీలికలు తీసుకురావడానికేనని ప్రజాసంఘాల నేతలంటున్నారు. దేశ సమైక్యతకు ప్రమాదకరమైన పౌరసత్వ సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతున్నారు.

బాపట్ల జిల్లాలో గ్రానైట్ పరిశ్రమలు మూతపడటంతో గ్రానైట్ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. పరిశ్రమలు ఎప్పుడు తెరుచుకుంటాయో తెలియక వందలాది మంది వివిధ రాష్ట్రాల గ్రానైట్ కార్మికులు స్వగ్రామాలకు తరలివెళ్లారు. 250 గ్రానైట్ పరిశ్రమలు మూసివేయడంతో వేలాదిమంది కార్మికులు జీవనోపాధి కోల్పోయి వీధిన పడకుండా ఆదుకోవాలని సీపీఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలో గ్రానైట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు వైసిపి ఇంచార్జ్ యడం బాలాజీని కలిసి సంక్షోభంలో ఉన్న గ్రానైట్ పరిశ్రమల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన బాలాజీ గ్రానైట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇవ్వడంతో శనివారం నుంచి గ్రానైట్ పరిశ్రమలను తిరిగి ప్రారంభించారు.

మే నెలలో ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాగం చర్యలు చేపట్టింది. పారదర్శకతతో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి, అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులకు సమాన అవకాశాలు ఉంటాయని చెబుతున్నారు. హోమ్ ఓటింగ్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు తీసుకున్నారు. 80 సంవత్సరాలు దాటిన వృద్ధులు, ధ్రువీకరణ పత్రాలు పొందిన వికలాంగులకు అవకాశం ఇస్తున్నారు. ప్రతి నియోజకవర్గానికి 9 చొప్పున స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీమ్, ఫ్లయింగ్ టీమ్ లను, సెక్టార్ ఆఫీసర్లు, మైక్రో అబ్జర్వర్లను నియమించారు. ఎన్నికల నిబంధనలపై మీడియా ప్రతినిధులకు అవగాహన కల్పించారు.

మిచౌంగ్ తుపానుతో పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం పంపిణీ రైతుల ఖాతాలకు చేరకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. నష్టం అంచనాలపై సమగ్ర సర్వే, సామాజిక తనిఖీ ద్వారా లబ్ధిదారులను తేల్చారు. జిల్లాలో పంట నష్టపోయిన రైతులకు రూ 104.73కోట్ల పెట్టుబడి రాయితీ నగదును విడుదల చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 64,634.08 హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలు తుపాను ప్రభావంతో దెబ్బతిన్నాయి. 93,471 మంది రైతులు నష్టపోయారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా.